## ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి జే వెంకటి అన్నారు. పానీపూర క్లస్టర్ పరిధిలోని ఆరోగ్య సిబ్బంది, సూపర్‌వైజర్లు, మెడికల్ ఆఫీసర్లకు పురాణాపూల్‌లోని పీహెచ్‌సీలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ విధులను బాధ్యతతో నిర్వర్తించాలని సూచించారు. గర్భిణులను ప్రభుత్వ దవాఖానల్లో ప్రవేశించేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి మాతా శిశు సంరక్షణ సేవలు, 30 ఏళ్లు పైబడినవారికి రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్‌ను గుర్తించేందుకు స్క్రీనింగ్ టెస్టులు చేయాలని అన్నారు. పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానలను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ, పానీపూర క్లస్టర్ పరిధిలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## చక్నావాడి నాలా ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

సుల్తాన్ బజార్ ఫిబ్రవరి 17: గోషామహల్ చక్నావాడి నాలాపై కప్పు తరుచుగా కూలడం పై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్ట్ ) గోషామహల్ జోన్ కన్వీనర్ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం అబిడ్స్‌లోని జీహెచ్ ఎంసీ సర్కిల్-14 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శశికళను కలిసి ఆయన వినతి పత్రం సమర్పించారు. అనంత రం మాట్లాడుతూ.. నాలా పై కప్పు తరుచుగా కూలుతుండటంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. గడిచిన 2 సంవత్సరాల్లో 3 , 4 దఫాలు కూలిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి ఇటీవలే భారత కమ్యూనిస్ట్ పారీ గోష మహల్ జోన్ ప్రతినిధి బృందం ఆ ప్రాంతం లో పర్యటించి వివరాలను సేకరించిందని అన్నారు. అధికారులు నాలా పై కప్పుల ( స్లాబ్ ల ) నిర్మాణం లో నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతోనే నాలా కూలి పోయిందని గుర్తు చేశారు. కోట్ల రూపాయల ప్రజా ధనం వెచ్చించి నిర్మిస్తున్న ఈ నాలా పనుల పర్యవేక్షణ, నిర్మాణ లోపాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సర్కిల్ -14 ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ శశికళ మాట్లాడుతూ.. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు సంబంధిత అధికారుల నుంచి సేకరించడం జరుగుతుందని తెలిపారు.

## హనుమాన్ టెక్డిలో అగ్ని ప్రమాదం

సుల్తాన్ బజార్,ఫిబ్రవరి 17: సుల్తాన్ బజార్ హనుమాన్ టెక్డిలో సోమవారం తెల్లవారుజామున స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అధికారులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ టిఫిన్ సెంటర్ వద్ద తెల్లవారుజామున చెత్తలో కాల్చిన సిగరెట్లు వేయడంతో మంటలు అంటుకున్నాయన్నారు. కాగా సకాలంలో అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేయడంతో అందరూ ఊరిపీల్చు కున్నారు. ఈ అన్ని ప్రమాదంపై సుల్తాన్ బజార్ పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందుకుపోవడం గమన్హారం.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే

కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాచిగూడ లింగంపల్లి పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అబర్‌పేట/ కాచిగూడ, ఫిబ్రవరి 17: కాచిగూడ డివిజన్‌లో సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దుల ఓం ప్రకాశ్‌యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ సీఎంగా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు భీష్మ దేవ్, సీనియర్ నాయకుడు బి. రవీందర్ యాదవ్, నాగేందర్ బాబ్జి, బబ్లూ, అంటో, కృష్ణ గౌడ్, నరసింహారెడ్డి, శేషు, మహేశ్ కుమార్, క్రాంతి, శాంతి, శ్రీశైలం, బాలరాజ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మెహదీపట్నం : సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందిస్తున్న మహమూద్‌అలీ, ఆనంద్ కుమార్‌గౌడ్ తదితరులు

కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్‌కట్‌చేస్తున్న ఓంప్రకాశ్‌యాదవ్, నాగేందర్‌బాబ్జి, బీఆర్ఎస్ కార్యకర్తలు. - కాచిగూడ

కేసీఆర్ జన్మదినం సందర్భంగా లండన్‌లో మొక్కను నాటుతున్న కాచిగూడ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ శిరిషాయాదవ్

మెహదీపట్నం : మాసబ్‌ట్యాంక్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోల్నాక : పటేల్ నగర్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్

అంబర్‌పేట : ఫీవర్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాగ్‌అంబర్‌పేట ఆంధ్రాబ్యాంకు చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, చంద్రమోహన్. - అంబర్‌పేట

అంబర్‌పేట : బతుకమ్మకుంటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పులిజాల గెల్వయ్య తదితరులు

చార్మినార్ : కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

ఉస్మానియా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఆశీష్‌కుమార్ యాదవ్ - అబిడ్స్

## గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడు గా నవీన్‌కుమార్ గౌడ్

జియాగూడ, ఫిబ్రవరి 17 : పూలకొన గీతా పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని సంఘం నూతన అధ్యక్షుడు కొత్త నవీన్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ స్టేట్ కోఆపరేటివ్ ఎలక్షన్ అథారిటీ రామ్మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఐదు సంవత్సరాల పాటు నూతన సంఘం కొనసాగుతుందని ఎన్నికల అధికారి రామ్మోహన్ ప్రకటించారు. పూలకొన గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షులు గా కొత్త నవీన్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు గా నిర్మల నీల కంఠంగౌడ్, కార్యదర్శిగా బుర్రా భాస్కర్ గౌడ్, మేనేజింగ్ కమిటీ మెంబర్లుగా ఎన్. సంగీతా, వై. యాదమ్మ నియమితులైనట్లు తెలిపారు.

## సీవరేజీ పనులు వేగంగా పూర్తి చేయాలి

సిటీబ్యూరో, ఫిబ్రవరి17,(నమస్తే తెలంగాణ) : జోన్-3 సీవర్ పనులు వేగంగా పూర్తి చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కోర్ సిటీలోని మురుగు నీటి వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా చేపట్టిన జోన్-3 సీవరేజీ నెట్‌వర్క్ ప్రాజెక్టు పనులను కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహిద్దీన్ తో కలిసి ఆయన పరిశీలించారు. టోలిచౌకి ఫ్లైఓవర్ ప్రధాన రహదారిలో చేపట్టే జంక్షన్ పనులను ఆటంకాలు కాకుండా చేపట్టాలని చర్చించారు. ప్రధాన రహదారి, వివిధ మతాల ఆలయాలు, లేబర్ అడ్డా ఉండటంతో పను లు త్వరగా పూర్తికావనే అంచనా వేశారు. 8 నుంచి 11 మీటర్ల లోతులో జరిగే టన్నెల్ పనులతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాత్రివేళలు, సెలవు రోజుల్లో మాత్రమే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ పనుల్లో జీహెచ్‌ఎంసీ, ట్రాన్స్‌కో, జలమండలి అధికారులంతా సమన్వ యం చేసుకోవాలని ఆదేశించారు. పనులు చేసే సందర్భంలో భూగర్భంలోని పైపులైన్లు, కేబుళ్లకు ఆటంకాలు కలగకుండా ట్రయల్ ఫిట్ ఏర్పాటు చేయాలని, పనిప్రదేశంలో భారీగేట్లు అమర్చాలని సూచించారు. అనంతరం 7 టూంబ్స్ రహదారిలో భూగర్భ టన్నెలింగ్ పనులను పరిశీలించారు. రెండు షిఫ్టుల్లో పనిచేసి మార్చి మొదటి వారంలోగా పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. తదనంతరం గుడిమల్కాపూర్, గిరకపల్లిలో పురోగతిలో ఉన్న పైపులైన్ విస్తరణ పనుల్ని పరిశీలించారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బంది కలగకుండా పనులను మే వరకు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎండీకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సీజీఎం రాజేందర్, జీఎం కుమార్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సంప్రదాయ, సాంస్కృతిక నడక కార్యక్రమం

సంప్రదాయ కల్చరల్ వాక్ -2లో పాల్గొన్న వక్తలు

రవీంద్రభారతి, ఫిబ్రవరి17: ప్రలాష్ వీల్ ఫౌండేషన్, అపర్ణ ఫైన్ ఆర్ట్స్ ఫౌండేషన్,శ్రీమానస ఆర్ట్స్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నరగంలోని హరిహర కళాభవన్‌లో సంప్రదాయ, సాంస్కృతిక నడక-2 కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ గుదిబండ వెంకట్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గాయని ఆమని, డిజి నర్లు ఉమా, శ్రీపల్లవి, లక్ష్మీదుర్గ, ప్రవళిక తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సాంప్రదాయ కల్చరల్ వాక్-2 కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ జాతీయ సమైక్యతకు సాంప్రదాయ కలలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. కళాకారులకు ప్రోత్సాహాన్ని, చేయూతనందించేందుకు ఈ కల్చరల్ వాక్-2 నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సంప్రదాయ కళల పరిరక్షణకు , ప్రాచుర్యానికి ఈ కల్చరల్ వాక్-2 ఎంతో దోహద పడుతుందన్నారు. అనేక మంది కళాకారులకు కల్చరల్ వాక్-2 స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.పి.అశ్వర్య, అపర్ణ, అప్పల రాజు, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కర్పూరి ఠాగూర్ వర్ధంతి

రవీంద్రభారతి, ఫిబ్రవరి17: కర్పూరి ఠాగూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరగంలోని బషీర్‌బాగ్‌లో కర్పూరి ఠాగూర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వక్తలుగా టీవీ రామనరసయ్య అధ్యక్షత వహించగా అతిథులుగా మాజీ పీసీసీ అధ్యక్షుడు వీహెచ్ హనుమంత్‌రావు , వినయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. కర్పూరి ఠాగూర్ భారతదేశంలోనే మొదటిసారిగా బీహార్ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు 26శాతం అమలు చేశారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలోనూ కర్పూరి ఠాగూర్ పాల్గొని జైలుకు సైతం వెళ్లారని చరణ్‌సింగ్, జయప్రకాశ్‌నారాయణ, జనతాపార్టీ లాంటి ఉద్యమాల్లో పాల్గొని సమాజసేవకు కృషిచేసిన గొప్ప మహనీయుడని వారు కొనియాడారు.

## గృహిణి అదృశ్యం

రాజేశ్వరి

కాచిగూడ ఫిబ్రవరి 17: మతి స్థిమితం లేని ఓ గృహిణి అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ హెచ్. నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణానగర్ ప్రాంతానికి చెందిన రాజేశ్వరి(31) కొంతకాలంగా మతిస్థిమితం లేదు. ఆదివారం ఇంట్లోంచి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాకపోవడంతో కలత చెందిన తల్లి సోమవారం రాత్రి కాచిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఇంట్లోంచి రాజేశ్వర్ వెళ్లే సమయంలో బూడిద రంగు చీర, ఎరుపు జాకెట్, ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సంపర్క్ క్రాంతి రైల్లో దొంగతనం

కాచిగూడ, ఫిబ్రవరి: 17 : కర్ణాటక సంపర్క్ క్రాంతి రైల్లో వ్యక్తులు బంగారు ఆభరణాలు, నగదు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. హర్యానా రాష్ట్రానికి చెందిన కంట గోయల్ (71) నిజాముద్దీన్ నుంచి కర్ణాటక సంపర్ క్రాంతి రైల్లో కాచిగూడ వస్తుండగా మార్గమధ్య బె ల్లంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని దుండగులు ఆమె బ్యాగును దొంగిలించారు. అందులో మూడు గ్రాముల డైమండ్ రింగ్, నాలుగు గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.30,000 వేల నగదు ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సోమవారం బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మంచిర్యాల రైల్వే పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసినట్టు రైల్వే సీఐ తెలిపారు.

## హోంగార్డులను సొంత రాష్ట్రానికి పంపించాలి

కాచిగూడ, ఫిబ్రవరి 17: తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ రాష్ట్రానికి చెందిన వందలాది మంది హోంగార్డులను సొంత రాష్ట్రానికి పంపించాలని హోంగార్డ్ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏపీకి పంపించాలని సోమవారం సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ లో ఏపీకి చెందిన 400 మంది హోంగార్డులు పనిచేస్తున్నారని తమ కుటుంబాలు మాత్రం ఏపీలోనే నివసిస్తున్నారని పేర్కొన్నారు. కొంతకాలంగా ఇక్కడే విద్య నభ్యసిస్తే ఏపీలో స్థానికత కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమను ఆంధ్రప్రదేశ్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ ర్యాలీ

కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్.వి. మహేందర్‌కుమార్, ఎం. ఆనంద్‌కుమార్ గౌడ్ తదితరులు. - అబిడ్స్ ఫిబ్రవరి 17

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు కోటి శైలేశ్‌కురుమ తదితరులు. - అబిడ్స్ ఫిబ్రవరి 17

## ఎగ్జిబిషన్ సొసైటీకి సహాయ సహకారాలను అందిస్తాం

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బహుమతులను ప్రదానం చేస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు మందడి అంజన్‌కుమార్ యాదవ్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు

అబిడ్స్ ఫిబ్రవరి 17 : రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో విద్యా వ్యాప్తికి పాటుపడుతున్న ఎగ్జిబిషన్ సొసైటీకి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ స్టాల్ యజమానులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన అన్ని రకాల ఉత్పత్తులను 46 రోజుల పాటు ప్రదర్శించి విక్రయించేందుకు ఎగ్జిబిషన్ వేదికగా నిలుస్తోందన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణ ద్వారా వచ్చే రాబడితో సొసైటీ 20 విద్యాసంస్థలను నిర్వహించడం అభినందనీయమన్నారు. వృత్తిపరమైన సాంకేతిక కళాశాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలను మరింత విస్తృత పరిచేందుకు గ్రామీణ ప్రాంతాలలో కళాశాలలు ఏర్పాటు చేసేందుకు ఎగ్జిబిషన్ సొసైటీ ముందుకు రావాలని కోరారు. అందుకు ప్రభుత్వం తరపున అన్ని సహకారాలు అందిస్తామన్నారు. ప్రస్తుతమున్న 20 విద్యాసంస్థలే కాకుండా మరిన్ని విద్యాసంస్థలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ స్టాళ్లకు బహుమతులను ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ యాదవ్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సొసైటీ ఉపాధ్యక్షులు కే నిరంజన్, సెక్రెటరీ బి సురేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి మోహన్, కోశాధికారి డాక్టర్ ప్రభాశంకర్, సలహాదారులు డాక్టర్ పి రత్నాకర్ కన్వీనర్ బి.పాపయ్య చక్రవర్తి లతోపాటు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## మక్కా మసీదు సుందరీకరణకు చర్యలు

మక్క మసీదులో రంజాన్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ, మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారులు

చార్మినార్, ఫిబ్రవరి 17: రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి చార్మినార్ సమీపంలోని చారిత్రక మక్కా మసీదు సుందరీకరణకు చర్యలు తీసుకుంటున్నామని మైనారిటీ వెల్ఫేర్ ప్రత్యేక అధికారి తాప్సీర్ ఇక్బాల్ తెలిపారు. సోమవారం చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ తో కలిసి ఆయన మక్కా మసీదును సందర్శించారు. ఈ సందర్భంగా రంజాన్ పర్వదిన వేడుకల్లో మక్కా మసీదును సుందరంగా అలంకరించడంతో పాటు ప్రార్థనల కోసం వచ్చే భక్తులకు అనువైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మక్కా మసీదులో ఇఫ్తార్, సహార్ సమయాల్లో భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని తగిన ఏర్పాట్లను పూర్తి చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రంజాన్ మాసంలో భక్తుల తాకిడిని గుర్తించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పహిముద్దీన్ ఖురేషి, యాస్మిన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలని ఫిర్యాదు

కాచిగూడ, ఫిబ్రవరి 17: రానున్న ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాచిగూడ డివిజన్‌లో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా మంచినీటిని సరఫరా చేయాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని చెప్పలాల్ బజార్, సూరజ్ నగర్, మోతి మార్కెట్ తదితర బస్తీలలో లోప్రెషర్ తో మంచినీరు వస్తుందని జల మండలి జీఎం రామకృష్ణకు కార్పొరేట వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జలమండలి జీఎం, డీజీఎం, ఏఈ లతో కలిసి డివిజన్ లోని పలు ప్రాంతాలలో పర్యటించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. వర్క ఇన్స్పెక్టర వెంకటేశ్‌యాదవ్, రమేశ్ యాదవ్, భీమ్రాజ్ తదితరులు పాల్గొన్నారు

## పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలి

ప్రధాన రహదారుల్లో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ సూచించారు. గంగానగర్లో చెత్త వ్యర్థాలు పేరుకు పోయాయన్న స్థానికుల ఫిర్యాదు మేరకు సోమవారం ఆమె సమస్యను పరిశీలించారు .వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వ్యర్థాలను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

- గోల్నాక ఫిబ్రవరి 17

## 21న మాతృ దినోత్సవం

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

అబిడ్స్ ఫిబ్రవరి 17 : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 వ తేదీ ఉదయం 11 గంటలకు అబిడ్స్ మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లోని సెమినార్ హాల్లో ప్రపంచ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా హెచ్ఓడీ డిపార్ట్మెంట్ ఆఫ్ హిందీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ హిందీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రొఫెసర్ రేఖా రాణి, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం సీనియర్ ప్రొఫెసర్ కమలాకర్ శర్మ, సెంట్రల్ హైదరాబాద్ యూనివర్సిటీ సంస్కృత విభాగం అధినేత ప్రొఫెసర్ అంబాకులకర్ణి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ హెచ్ఓడీ ప్రొఫెసర్ అబుల్ కలాంలకు లాంగ్వేజ్ ప్రొఫెన్సీ ఎక్సెలెన్సీ అవార్డు 2025కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, మెథడిస్ట్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చైర్మన్ కె. కృష్ణారావు, హెచ్ఓడీ ప్రొఫెసర్ డాక్టర్ అనూరాధ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభు, జి. బెనకప్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.